
గొడుగు

తారో యషిమా


తెలుగు: కె. సురేష్



గొడుగు

తారో యషిమా

తెలుగు: కె. సురేష్




春

Haru (Spring)

Momo is the name of a little girl
who was born in New York.
The word *Momo* means "the peach" in Japan
where her father and mother used to live.

వసంతం

మోమో ఒక చిన్న పిల్ల.
ఆమె న్యూయార్క్‌లో పుట్టింది.
జపనీసు భాషలో “మోమో” అంటే పీచ్ పండు.
మోమో వాళ్ల అమ్మా, నాన్న జపాన్ నుంచి వచ్చారు.



On her third birthday
Momo was given two presents—
red rubber boots and an umbrella!
They pleased her so much
that she even woke up that midnight
to take another look at them.



మోమో మూడవ పుట్టిన
రోజున ఆమెకు రెండు
బహుమతులు
వచ్చాయి – ఎర్ర రబ్బరు
బూట్లు, ఒక గొడుగు.

ఈ బహుమతులు మోమోకి ఎంత
నచ్చాయంటే ఆమె తరచు రాత్రుళ్లు
లేచి వాటిని చూస్తూ కూర్చునేది.




夏

Natsu (Summer)

Unfortunately
it was still Indian summer,
and the sun was bright.
Every morning
Momo asked her mother,
who used to take her
to the nearby nursery school,
"Why the rain doesn't fall?"
The answer was always the same:
"Wait, wait; it will come."

వేసవి

దురదృష్టవశాత్తు ఇంకా సూర్యుడు తేజోమయంగా ప్రకాశిస్తూ, ఎండలుగానే ఉన్నాయి. నర్సరీలో దింపే అమ్మని మోమో అడిగేది "వానలు ఎందుకు పడటం లేదు?" ఆమెకు ప్రతిసారీ అదే సమాధానం వచ్చేది, "వేచి ఉండు, వేచి ఉండు, వాన వస్తుంది."



One morning
Momo was more impatient than ever,
because the sun
was brighter than ever.
But, strangely enough,
a splendid idea made her jump up
when she was watching
the sunshine in her milk glass.
"I need my umbrella.
The sunshine bothers my eyes!"
But her mother said,
"You know you can enjoy the sunshine
better without the umbrella.
Let's keep it for a rainy day."



ఒక రోజు ఎప్పటికంటే సూర్యుడు ప్రకాశవంతంగా ఉండేసరికి మోమోకి అసహనం పెరిగిపోయింది. తన పాల గ్లాసులో సూర్యకాంతిని చూసిన ఆమెకి ఒక ఆలోచన రావటంతో ఎగిరి గంతేసింది.

"సూర్యకాంతి నా కళ్లకు ఇబ్బందిగా ఉంది. నాకు నా గొడుగు కావాలి!"
కానీ అమ్మ ఒప్పుకోలేదు, "గొడుగు లేకుండా సూర్యకాంతిని ఇంకా బాగా ఆస్వాదించవచ్చు. దానిని వానాకాలంలో తీద్దాం."




Next morning
Momo was still unhappy,
because she still
could not use her umbrella.
But, strangely enough,
another idea made her jump up
when she was watching
the people on the street.
"I certainly need my umbrella today!
The wind must bother my eyes!"
But her mother said,
"The wind might blow your umbrella away.
Let's keep it for a rainy day."



మరునాడు కూడా తన గొడుగు
ఉపయోగించలేకపోతున్నందుకు
మోమోకి బాధగా ఉంది. బజారులో

మనుషులను చూసేసరికి ఆమెకి ఒక
ఆలోచన వచ్చి, ఎగిరి గంతేసింది.
"ఇవ్వాళ గొడుగు తప్పనిసరిగా
తీసుకెళ్లాలి! గాలి నా కళ్లకు ఇబ్బందిగా
ఉంటుంది!"
కానీ అమ్మ ఒప్పుకోలేదు, "గాలికి నీ
గొడుగు ఎగిరిపోవచ్చు. దానిని
వానాకాలంలో తీద్దాం."






Ame (Rain)


It was many, many days later
that finally the rain fell.
Momo was wakened
by her mother's voice—
"Get up! Get up! What a surprise for you!"

వానాకాలం

చాలా రోజులు వేచి ఉన్న
తరువాత చివరికి వాన
కురిసింది. అమ్మ పిలుపుతో
మోమోకి మెలకువ వచ్చింది –
“లే! తొందరగా లే!
ఆశ్చర్యకరమైన విషయం,
చూడు!”



Momo did not stop to wash her face.
She even pulled the boots
onto her bare feet—
she was so excited.



మోమో ముఖం కడుక్కోటానికి కూడా ఆగలేదు.

మేజోళ్లు వేసుకోకుండానే బూట్లు వేసేసుకుంది -


ఆమె చాలా ఉత్సాహంగా ఉంది.




The pavement was all wet and new—
doodling she had drawn yesterday
was not there any more.
Instead, raindrops
were jumping all over,
like the tiny people dancing.



బయట నడకదారి తడిగా, కొత్తగా ఉంది –
నిన్న ఆమె గీసిన బొమ్మ
ఇప్పుడు లేదు.
అంతటా వాన చుక్కలు
చింది తుళ్లి పడుతున్నాయి.
ఆ దృశ్యం
చిన్న పిల్లలు నాట్యం చేస్తున్నట్టు ఉంది.



The street was crowded and noisy,
but she whispered to herself,
"I must walk straight,
like a grown-up-lady!"



బజారులో రద్దీగా, గోలగోలగా ఉంది.

మోమో తనలో తాను అనుకుంది,


'నేను పెద్దవాళ్ల లాగా

తిన్నగా నడవాలి!'



On the umbrella,
raindrops made a wonderful music
she never had heard before—

Bon polo
bon polo
ponpolo ponpolo
ponpolo ponpolo
bolo bolo ponpolo
bolo bolo ponpolo
boto boto ponpolo
boto boto ponpolo



వాన చినుకులు అంతకు ముందెన్నడూ తాను వినని
సంగీతాన్ని గొడుగు మీద చేస్తున్నాయి-

బోన్ పొలో
బోన్ పొలో
పోన్పొలో పోన్పొలో
పోన్పొలో పోన్పొలో
బోలోబొలో పోన్పొలో
బోటోబొటో పోన్పొలో
బోటోబొటో పోన్పొలో




The rain did not stop all day long.
Momo watched it at times while she was playing
the games at the nursery school.



ఆ రోజంతా వాన పడుతూనే ఉంది.
నర్సరీలో ఆటలు ఆడుకుంటూ కూడా మోమో
వాన చినుకులను చూస్తూనే ఉంది.


NURSERY - SCHOOL

She did not forget her umbrella
when her father came
to take her home.
She used to forget
her mittens or her scarf so easily—
but not her umbrella.



ఇంటికి తీసుకెళ్లటానికి వాళ్ల నాన్న వచ్చినప్పుడు

ఆమె తన గొడుగు మరిచిపోలేదు.

అంతకుముందు తన చేతి తొడుగులు,

తల గుడ్డ ఊరికూరికే మరిచిపోతూ ఉండేది,

కానీ గొడుగు అలా కాదు.



The street was crowded and noisy,
but she whispered to herself,
"I must walk straight,
like a grown-up-lady!"




బజారులో రద్దీగా, గోలగోలగా ఉంది.
మోమో తనలో తాను అనుకుంది,
'నేను పెద్దవాళ్ల లాగా
తిన్నగా నడవాలి!'



On her umbrella, the raindrops
made the wonderful music—

Bon polo
bon polo
ponpolo ponpolo
ponpolo ponpolo
bolo bolo ponpolo
bolo bolo ponpolo
boto boto ponpolo
boto boto ponpolo

all the way home.



దారి పొడుగునా వాన చినుకులు గొడుగు మీద సంగీతాన్ని
వినిపిస్తూనే ఉన్నాయి-

బోన్ పొలోబోన్ పొలో
పోన్‌పొలో పోన్‌పొలో
పోన్‌పొలో పోన్‌పొలో
బోలోబొలో పోన్‌పొలో
బోటోబొటో పోన్‌పొలో
బోటోబొటో పోన్‌పొలో



桃 *Momo* (Peach)

Momo is a big girl now,
and this is a story
she does not remember at all.

మోమో (పీచ్ పండు)

మోమో ఇప్పుడు పెద్దదయిపోయింది.

ఈ కథ

ఆమెకి అస్సలు గుర్తులేదు.



Does she remember or not,
it was not only the first day in her life
that she used her umbrella,
it was also the first day in her life
that she walked alone,
without holding either
her mother's or her father's hand.




ఆమెకు గుర్తు ఉన్నా, లేకపోయినా

ఆమె గొడుగుతో నడిచిన మొదటి రోజు అది.

అంతే కాదు, అమ్మ చెయ్యి కానీ, నాన్న చెయ్యి కానీ

పట్టుకోకుండా ఒక్కత్తే నడిచిన రోజు కూడా.




YASHIMA